
వేముకుంట ప్రభుత్వ పాఠశాలలో..


మాదాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ..


రాయదుర్గం ప్రభుత్వ పాఠశాలలో..

పోలింగ్ సందడి అంతంతే...

శేరిలింగంపల్లిలో ఆసక్తిగా ఓటువేసిన ప్రజలు


మియాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో..

శేరిలింగంపల్లి జోన్ బృందం: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గురువారం ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. పలు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల లోపే క్యూ లైన్‌లో నిల్చోవడం కనిపించింది. ఓటర్లు ఆసక్తిగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- యువ ఓటర్లే కాకుండా వృద్ధులు మేము సైతం అంటూ లైన్లో వేచి నిల్చొని ఓటేయడం విశేషం.
- రాయదుర్గం, కొత్తగూడ, కొండాపూర్, చందానగర్, గచ్చిబౌలి, లింగంపల్లి, హఫీజ్‌పేట్, మియాపూర్, మాదాపూర్,గౌలిదొడ్డి, జీపీఆర్ఏ క్వార్టర్స్, గోపన్‌పల్లి,నల్లగండ్ల,తారానగర్, అంజయ్యనగర్ వంటి ప్రాంతాలలని పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచే అధిక సంఖ్యలో ఓటర్లు కనిపించారు.11 గంటల తర్వాత మళ్ళీ పలుచబడ్డారు.

ఉదయం తక్కువే.....ఆతర్వాత రెండు గంటల్లోనే 13 శాతం పెరుగుదల.....

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు కేవలం 8 శాతం మాత్రమే పోలింగ్ అయింది
- ఆతర్వాత 9 గంటల నుంచి 11 గంటల వరకే రెండు గంటల్లో ఏకంగా 13 శాతం పోలింగ్ పెరగడం విశేషం
- ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీల నుంచి ఓటర్లు సమీపంలోని పోలింగ్ కేంద్రాలకు వచ్చి బారులు తీరి నిల్చొని ఓటేయడం కనిపించింది.
- శేరిలింగంపల్లిలో 11 గంటల వరకు 21.05 శాతం, అదే మధ్యాహ్నం 1 గంట వరకు 28.03 శాతం పోలింగ్ జరిగింది. రెండు గంటలలో కేవలం ఏడు శాతం పోలింగ్ సాగింది.

అరగంటలో 7 శాతం పెరుగుదల......

- ఉదయం నుంచి గణనీయంగా పెరిగిన పోలింగ్ 11 తర్వాత మందగించింది. మధ్యాహ్నానికి 21.05 శాతం కావడంతో పోలింగ్ తగ్గిపోతుందనే ఆందోళన అందిరిలోనూ నెలకొంది
- 3 గంటల వరకు 31.05 శాతం పోలింగ్ కాగా అదే 3.30 గంటల వరకు 38.35 శాతం జరిగింది, అరగంటలోనే ఏడు శాతం పోలింగ్ జరగడం విశేషం.
- మధ్యాహ్నం తర్వాత మియాపూర్,చందానగర్, గచ్చిబౌలి, లింగంపల్లి ప్రాంతాలలో పోలింగ్ స్టేషన్లలో సందడి పూర్తిగా తగ్గిపోయింది.


ఖానామెట్ ఎంపీపీ స్కూల్‌లో ..


దీప్తిశ్రీనగర్‌లో..


లింగంపల్లిలోని పవిత్రా ఇంటర్నేషనల్ స్కూల్‌లో ..


వివేకానందనగర్ క్లబ్ హౌజ్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన బీఆర్‌ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడిగాంధీ

ఓటేసిన ప్రముఖులు

శేరిలింగంపల్లి జోన్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం జరిగిన ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబసభ్యులతో వచ్చి ఓటువేశారు.




మాదాపూర్‌లోని ఖానామెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఓటేసిన సినీనటుడు శ్రీనివాస్‌రెడ్డి


నల్లగండ్లలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్


మసీదుబండలోని ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, బీజేపీ అభ్యర్థి ఎం రవికుమార్ యాదవ్


చందానగర్ కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి దంపతులు


ఖాజాగూడలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా


శివాజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు

మొరాయించిన ఈవీఎంలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలో కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. దీంతో ఒక చోట ఆలస్యంగా ఆరంభం కాగా, మరికొన్ని చోట్ల కొద్ది ఇబ్బంది ఏర్పడినా అధికారులు వాటిని సరిచేసి పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడంతో సాఫీగా పోలింగ్ సాగింది. ముఖ్యంగా గచ్చిబౌలి జెడ్పీహెచ్ఎస్‌లోని 409 బూత్ లో ఈవీఎం మొరాయించి 8గంటల వరకు పోలింగ్ ఆరంభం కాలేదు. దీప్తి శ్రీనగర్‌లోని 184 పోలింగ్ స్టేషన్‌లో 7.40గంటలకి పోలింగ్ ప్రారంభమైంది.

మూసాపేటలో ..

మూసాపేట: మూసాపేట పరిసర ప్రాంతాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూసాపేట వార్డు కార్యాలయంలో 174 ఈవీఎం మొరాయించింది. ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు సుమారు 2 గంటల పాటు ఇబ్బంది పడటంతో ఆ ఈవీఎంను పక్కకు పెట్టి కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు పాడైన ఈవీఎంలో ఓట్లు పోల్ అయ్యాయి. అదే విధంగా 197 పోలింగ్ స్టేషన్‌లో అరగంట పాటు ఈవీఎం మొరాయించింది. వార్డు కార్యాలయంలో 171 బూత్‌లో చీకట్లోనే ఓటర్లు ఓటు వేశారు.

77 మంది ట్రాన్స్‌జెండర్ల ఓటు


సిరా గుర్తు చూపుతున్న ట్రాన్స్‌జెండర్లు

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 77 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. వీరు అమీన్‌పూర్ పరిధిలో నివాసం ఉంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్‌లో 77 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకున్నప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని వారు పేర్కొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన అభ్యర్థులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని తెలుసుకోడానికి పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఉదయం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలసి పోలింగ్ బూత్‌లను సందర్శించారు. అదే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ఆయా ప్రాంతాల్లో ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.


బూత్‌లలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు

డబ్బు పంపిణీని అడ్డుకున్న పోలీసులు


పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

హఫీజ్‌పేట్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలింగ్ స్టేషన్ వద్ద డబ్బులు పంపిణీ చేస్తున్నారని గమనించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అడ్డుకున్న సంఘటన హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. హుడాకాలనీలోని విద్యా వాణి హైస్కూల్‌లో 6 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుంది. ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు పంపిణీ చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు గమనించారు. వెంటనే బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో డబ్బు పంపిణీ చేస్తున్న వారిని అడ్డుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న చందానగర్ పోలీసులు చేరుకొని కాంగ్రెస్ నాయకుల వారి వద్ద ఉన్న రూ.5వేల నగదును సీజ్ చేశారు.

కార్పొరేటర్ వాగ్వాదం....

చందానగర్ డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్ల సమీపంలో బీజేపీ నాయకులు ఓటర్ స్లిప్ పంపిణీ చేయడంతో పాటు అటుగా వచ్చే వారికి బీజేపీకి ఓటు వేయాలని కరపత్రాలు ఓటర్లకు పంపిణీ చేస్తున్నారని గమనించిన బీఆర్‌ఎస్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి కరపత్రాల ప్రచారాన్ని అడ్డుకున్నారు. వెంటనే పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు చేస్తే పోలీసులు వచ్చి బీజేపీ కరపత్రాలతో ప్రచారం చేస్తున్న వారందరిని పంపించి వేశారు.

మొదటిసారి.. మురిసి

- ఆసక్తి కనబర్చిన యువ ఓటర్లు

శేరిలింగంపల్లి జోన్ బృందం: శేరిలింగంపల్లిలో యువ ఓటర్లు ఆసక్తి కనబర్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమకు మొదటిసారి ఓటుహక్కు రావడంతో కుటుంబసభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేయడం అంతటా కనిపించింది. ఓటు వేసి పోలింగ్ కేంద్రం నుంచి బయటకు రాగానే చేతివేలికి పెట్టిన మార్కును చూసుకొని మురిసిపోయారు. లైన్లో ఓటు వేసేందుకు నిల్చున్నప్పుడు కొత్త అనుభూతితో కనిపించారు. శేరిలింగంపల్లిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్ డివిజన్ల పరిధిలోని కాలనీలు.బస్తీల, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ల నుంచి వచ్చిన యువ ఓటర్లు ఓటేసేందుకు అమిత ఆసక్తిని కనబర్చినట్లు చెప్పవచ్చు.


చందానగర్‌లో కుటుంబసభ్యులతో కలిసి వచ్చి ఓటేసిన యువ ఓటరు


ఓటేసిన ఫర్హత్ బీటెక్ మూడవ సంవత్సరం విద్యార్థిని




గచ్చిబౌలిలో ఉంటూ మొదటి సారి ఓటేసిన కిరణ్మయితలశిలా

రాత్రి 9 వరకు 48.85 శాతం

- 2018లో జరిగినదే మరోసారి

గచ్చిబౌలి: శేరిలింగంపల్లిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాత్రి 9 గంటల వరకు 48.85 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. అక్కడక్కడా చిన్న చిన్న వాగ్వాదాలు చోటు చేసు కున్నా అంతటా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకపోవడంతో ఎన్నికల అధికారులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు కేవలం 8 శాతం ఆతర్వాత రెండు గంటల్లో ఏకంగా 13 శాతం పోలింగ్ పెరగడం విశేషం
- 11 గంటల వరకు 21.05 శాతం, అదే మధ్యాహ్నం 1 గంట వరకు 28.03 శాతం పోలింగ్ జరిగింది.
- 3 గంటల వరకు 31.05 శాతం పోలింగ్ కాగా అదే 3.30 గంటల వరకు 38.35 శాతం జరిగింది.

2018లో జరిగిందే ఇప్పుడు కూడా.......

ఈసారి ఎన్నికల పోలింగ్ గణనీయంగా తగ్గడం చర్చనీయాంశంగా మారింది. 2018లో 48.6 శాతం జరిగింది. అదే తరహాలో ప్రస్తుతం కూడా 48.5 శాతం పోలింగ్ జరగడం అంతటా చర్చనీయాంశంగా మారింది.

ఓటు.. జస్ట్.. మిస్.. !

- ఆలస్యమవడంతో అనుమతించని పోలీసులు

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పద్మజ ఇతర పనిఉండటంతో సాయంత్రం ఓటు వేయొచ్చని భావించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రానికి 5.02 గంటలకు వచ్చింది. అప్పటికే రెండు నిముషాలు ఆలస్యమవడంతో అక్కడ ఉన్న సిబ్బంది ఓటు వేసేందుకు అవకాశం కల్పించకపోవటంతో తిరిగి వెళ్లిపోయింది. ఇదే తరహాలో ల్యాంకోహిల్స్‌లో నివాసం ఉంటూ సొంత పని ఉండటంతో కొన్ని రోజుల క్రితం ఢిల్లీకి వెళ్లిన సోహన్‌లాల్, మంగ్ల దంపతులు గురువారం ఓటువేసే నిమిత్తం బయలుదేరి వచ్చారు. విమానం ఆలస్యమవడంతో వారు పోలింగ్ కేంద్రానికి 5 నిముషాలు ఆలస్యంగా రావటంతో ఓటు వేయలేకపోయారు. విమానం ఆలస్యం కావటంతోనే తాము ఓటు వేయలేకపోయామని వాపోయారు.

సెల్‌ఫోన్.. నో పర్మిషన్


చందానగర్‌లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ మంజులారెడ్డి

- స్టేషన్‌లోకి సెల్‌ఫోన్ల అనుమతి నిరాకరణ
- ఓటర్ల వాగ్వాదం

శేరిలింగంపల్లి జోన్ బృందం: శేరిలింగంపల్లిలోని పోలింగ్ కేంద్రాలలోకి సెల్‌ఫోన్లను ఎన్నికల అధికారులు, పోలీసులు అనుమతించలేదు. ముఖ్యంగా శేరిలింగంపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ వద్ద అధికారులు, పోలీసులతో ఓటర్లు వాగ్వావాదానికి దిగారు. ఆతర్వాత నిబంధనల ప్రకారం ఎవరికీ అనుమతించడం లేదని అధికారులు స్పష్టం చేయడంతో వివాదం సద్దుమణిగింది

- మదీనాగూడ పరిసరాల్లోని పోలింగ్ బూత్‌లు మధ్యాహ్నం తర్వాత ఖాళీగా దర్శనం ఇచ్చాయి
- చందానగర్‌లో బీజేపీ ఏజెంట్లు ప్లకార్డులు పట్టుకున్నారని వారితో చందానగర్ కార్పొరేటర్ మంజులారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- గంగారంలోని పాఠశాల పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచుతున్నారని ఆరోపణలు రావడంతో టీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకొని కొద్దిసేపు వాగ్వాదం చేసుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించివేశారు.


మదీనాగూడలో మధ్యాహ్నం పోలింగ్ బూత్‌లో ఖాళీ అయిన దృశ్యం

స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంలు


ఈవీఎంలను అప్పగించేందుకు తీసుకొస్తున్న సిబ్బంది

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 638 పోలింగ్ స్టేషన్లకు చెందిన ఈవీఎంలు రాత్రి 7.30 గంటల నుంచి స్ట్రాంగ్‌రూమ్‌కు చేరుకోవడం ఆరంభమైంది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలోని ఇండోర్ స్టేడియంను స్ట్రాంగ్ రూమ్‌గా ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో ఎన్నికల అధికారులు, ఉద్యోగుల పర్యవేక్షణలో ఈవీఎంలను పరిశీలిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను తమకు కేటాయించిన వాహనాల్లో పోలీసు బందోబస్తుతో తీసుకొచ్చి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల కలెక్షన్ పాయింట్ల వద్ద అధికారులకు అప్పగిస్తున్నారు. అనంతరం వాటిని పరిశీలించి వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టేందుకు ఎన్నికల అధికారులకు అప్పగిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలు తీసుకొచ్చే ఈ ప్రక్రియ తెల్లవారు జాము వరకుకొనసాగే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

పోలింగ్.. హెల్పింగ్

శేరిలింగంపల్లి జోన్ బృందం: పోలింగ్‌లో పాల్గొన్న వృద్ధులకు పోలీసులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు చేయూత అందించారు. శేరిలింగంపల్లిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో వీల్ చైర్లనుఅందుబాటులో ఉంచారు. వాలంటీర్లు వారికి నేరుగా కేంద్రంలోకి తీసుకెళ్లి సహకరించారు. కొన్ని చోట్ల సైబరాబాద్ పోలీసులు, మరికొన్ని చోట్ల జీహెచ్ఎంసీ వాలంటీర్లు, ఇంకొన్ని చోట్ల స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు కూడా చేయూత అందించారు.


చందానగర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద..


మియాపూర్‌లో..



శేరిలింగంపల్లిలో ఓ వృద్ధుడు


చందానగర్ పోలింగ్ కేంద్రంలో వృద్ధ ఓటర్లు


పవిత్ర ఇంటర్నేషనల్ స్కూల్ పోలింగ్ బూత్‌లో..